




డాక్టర్ బిందుమీనన్‌కు అవార్డు



నెల్లూరు : అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌కు చెందిన సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ బిందు మీనన్ చేస్తున్న సమాజ సేవలకు గాను ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్స్ డే అవార్డు 2023ని న్యూఢిల్లీలో అందు కున్నారు. జూలై 1న భారత కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి దేవుసిన్హ్ జెసింగ్‌భాయ్ చౌహాన్, ఐఎంఎ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శరద్ అగర్వాల్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 4 లక్షల మంది డాక్టర్లను కలిగి ఉంది. అందులో 26 మంది వైద్యులు దేశ మొత్తం నుంచి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బిందు మీనన్ మాట్లాడుతూ తాను చాలా సంతోషంగా ఉన్నానని, తన పేరును సిఫారసు చేయడంలో కీలకపాత్ర పోషించిన నేషనల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు, ఐఎంఎ నెల్లూరు మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ జి అశోక్, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఫణిధర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆమె డాక్టర్ శ్రీరామ్ సతీష్, శ్రీ నవీన్ ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

నెల్లూరులో యువగర్జన..!

○భారీగా తరలివచ్చిన జనం
○కిక్కిరిసిన రోడ్లు, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
○అడుగడుగునా ఘన స్వాగతం



మొక్కజొన్న కండెల గజమాలతో లోకేష్, గిరిధర్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర నెల్లూరు నగరం చేరుకుంది. ఆదివారం సాయంత్రం కాకుపల్లి నుంచి ప్రారంభమైంది. నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఇప్పటి వరకు జరగనటువంటి, రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గం నుంచి భారీ జన సమీకరణ చేశారు. 180 మంది మహిళలు లోకేష్‌కు దిష్టితీశారు. అక్కడ నుంచి గుర్రపు స్వారీలు, డిజె, డప్పులు కళాకారులు, కేరళ బృందం, తెలంగాణ డప్పుల విన్యాసం, మస్తాన్ తెనాలి బ్యాండ్, భారీ బాణా సంచాలు, ఐదు భారీ క్రేన్లతో రకరకాల పూలదండలతో స్వాగత ఏర్పాట్లు చేశారు. అడుగడుగునా లోకేష్ మహిళలను యువతతో కలిశారు. కరచాలనం చేశారు. ధనలక్ష్మీపురం, నారాయణ మెడికల్ కాలేజ్, అపోలో ఆస్పత్రి సెంటర్, ఆనం వెంకటరెడ్డి విగ్రహం సెంటర్ మీదుగా అనిల్ గార్డెన్‌కు చేరుకున్నారు. కాకుపల్లి నుంచి నెల్లూరు నగరంలోని అనిల్ గార్డెన్ వరకు రోడ్లకిరువైపులా జనంతో నిండిపోయింది. కృష్ణాపట్నం - నెల్లూరు రహదారిలో గంటల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోయింది. రాత్రి అనిల్ గార్డెన్‌లో బసచేశారు. అంతకుముందు నెల్లూరు రూరల్ నియోజకవర్గం గుండ్లపాలెం వాసులు నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గుండ్లపాలెం నుంచి కష్ణపట్నం ఓడరేవుకు వెళ్లే రహదారిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని, సింగిల్ రోడ్డు కావడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. దాన్ని 4 లైన్ల రహ దారిగా మార్చి ప్రమాదాలు నివారించాలని కోరారు. స్థానికులతో నారా లోకేష్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌కు దోచుకోవడం తప్ప ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై శ్రద్ధ లేదన్నారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నా పట్టిం చుకునే నాథుడే కరువ య్యారన్నారు. కాంట్రాక్టర్లకు లక్ష కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో టెండర్లు పిలిచినా పరారవు తున్నార న్నారు. టిడిపి వచ్చాక గుండ్లపాడు నుంచి కృష్ణపట్నం ఓడరేవు రోడ్డును 4 లైన్లుగా మారుస్తా మన్నారు. లోకేష్ వెంట టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, ఆనం రంగమయూర్‌రెడ్డి, ఆనం శుభకర్‌రెడ్డి ఉన్నారు.

శ్రీధర్‌రెడ్డికి అస్వస్థత

నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కాస్త అస్వస్థతకు గురయ్యారు. కొద్ది రోజులు నుంచి నారా లోకేష్‌యాత్రను ఘనంగా నిర్వహించాలని ప్రణాళిక సిద్ధం చేశారు. అందుకు అనుగుణంగా ఆదివారం భారీ ఏర్పాట్లు చేశారు. కాకుపల్లి వద్ద లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. ఎక్కువసేపు విశ్రాంతి లేకపోవడంతోపాటు, కాకుపల్లి నుంచి ధనలక్ష్మీపురం వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. అక్కడకు రాగానే ఆరోగ్యం సరిగా లేకపోవడంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు. స్వల్ప అస్వస్థతతో విశ్రాంతి తీసుకున్నారు.



ఐక్య ఉద్యమాలతో

ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు

ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాల్లో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం ఐక్య ఉద్యమాలతోనే సాధ్యమవుతుందని ఫ్యాఫ్టో రాష్ట్ర చైర్మన్ వెంకటేశ్వరరావు, కార్యదర్శి మంజుల పేర్కొన్నారు. ఫ్యాఫ్టో చేపట్టిన ఆరు దశల ఉద్యమ కార్యాచరణ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నగరంలోని టౌన్‌హాల్‌లో జిల్లా సదస్సు నిర్వహించారు. ఫ్యాఫ్టో జనరల్ సెక్రటరీ చిట్టేటి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు ఫ్యాఫ్టో జిల్లా చైర్మన్ సురేంద్రరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధులుగా రాష్ట్ర చైర్మెన్ వెంకటేశ్వరరావు, సెక్రెటరీ జనరల్ మంజుల, జిల్లా ఫ్యాఫ్టో రాష్ట్ర పరిశీలకులు రమణయ్య, చిరంజీవి పాల్గొన్నారు. ఫ్యాఫ్టో రాష్ట్ర చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాలను చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయ పోస్టుల రేషనలైజ్‌కు సంబంధించిన 117 జివో కోర్టు పరిశీలనలో ఉండగానే ప్రభుత్వం ఎందుకు ఉపాధ్యాయ బదిలీలు చేపట్టిందో సమాధానం చెప్పాలని ఫ్యాఫ్టో ప్రశ్నిస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న జిఒ నెంబర్ 117 ని రద్దు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించని పక్షంలో రాబోయే కాలంలో అందరితో కలిసి ఉద్యమాలను విస్తతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం మెడలు వంచాలంటే ఉపాధ్యాయులు అందరూ కలిసి ఐక్య ఉద్యమాలను చేస్తేనే విజయం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. మంజుల మాట్లాడుతూ గతంలో ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్నటువంటి హక్కులను ఒక్కొక్కటిగా నేడు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వాలు ఉద్యమాలను నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడటం దారుణమన్నారు. ఈ దారుణాలను ఆరంభదశలోనే అడ్డుకొనేందుకు ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఫ్యాఫ్టో ఇచ్చిన పిలుపు మేరకు ఆరు దశల ఉద్యమ కార్యాచరణలో భాగంగా నగరంలో జిల్లా స్థాయి సదస్సు నిర్వహించుకుంటున్నామన్నారు. ఊహించిన దానికంటే ఎక్కువ మంది ఉపాధ్యాయ ఉద్యోగులు ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేశారన్నారు. ఇదే విధంగా రాబోయే కాలంలో కూడా ఫ్యాఫ్టో చేపట్టే ప్రతి ఆందోళన, నిరసన కార్యక్రమాలు అన్నిటికి ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాఫ్టో జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లం వేణుగోపాల్ ,మాస ప్రసాద్ ,హాజరత్ ,జి.రాజమనోహర్ , దశరథ రామయ్య , వి.వి శేషులు, నవకోటేశ్వరరావు, పిచ్చి బాబు , చెంచు రామయ్య ,మురళీ ధర్, ఏడుకొండలు , చలపతి శర్మ పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న ఫ్యాఫ్టో నాయకులు



ధర్నా చేస్తున్న నాయకులు


విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన మాటను సిఎం జగన్మోహన్ రెడ్డి తప్పారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య విమర్శించారు. పెంచిన విద్యుత్ బిల్లులపై ఆదివారం తోటపల్లిగూడూరు మండలం నరుకూరు కరెంట్ ఆఫీస్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మూలి వెంగయ్య మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచార సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గిస్తామని ఆర్భాటంగా హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక మాట తప్పారని, ఇది సరికాదన్నారు. తక్షణ మే పెంచిన ఛార్జీలను తగ్గించాలని నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, పేడూ రు శాఖ కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశు రామయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకట శేషయ్య, అన్నం పుట్టయ్య, డివైఎఫ్ఐ నాయకులు మున్నా, రైతులు రమణమ్మ, తాతయ్య, వెంకటసుబ్బయ్య, రాధయ్య ఆటో యూనియన్ కమిటి సభ్యులు శివ, దయాకర్, వెంకట శేషయ్య, గోపి, భాస్కర్, గణేష్, మనోహర్ పాల్గొన్నారు.

పోలేరమ్మ పొంగళ్లు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని అత్తింటివారిపాలెం గ్రామంలో పోలేరమ్మ తల్లి పొంగళ్ళు కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామ శివారులో ఉన్న పోలేరమ్మ దేవాలయంలో ఉన్న అమ్మవారిని పూలు, నూతన వస్త్రాలతో అలంకరించారు. అలం కరణకు అవసరమైన సామాగ్రిని గ్రామస్తులు అందించారు. గ్రామంలోని ప్రజలం దరూ తమ ఇళ్లల్లో పొంగళ్ళు పెట్టుకొని దేవాల యం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ పొంగళ్లు అమ్మవారికి సమర్పించారు. అనంతరం యువత ఆధ్వర్యంలో భారీగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ప్రతి ఏడాది ఆనవాయితీగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



వాస్తవాల వక్రీకరణ సరికాదు : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

కోవిడ్‌ను సాకుగా చూపిస్తూ పరిశోధనల ద్వారా చరిత్రలో నిరూపించిన అంశాలను పాఠ్యాంశాలుగా చేర్చిన వాటిని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తొలగిస్తూ ఎన్‌సిఆర్‌టి ద్వారా ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ వాస్తవాల వక్రీకరణకు పాల్పడుతుందని యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు డాక్టర్ కాలేషా విమర్శించారు. ఆదివారం నగరంలోని యూటిఎఫ్ జిల్లా కార్యాలయంలో 'చరిత్ర విజ్ఞాన శాస్త్రాలలో పాఠ్యాంశాల తొలగింపు' అంశంపై యుటిఎఫ్, జెవివి, ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్స్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ చరిత్రలో ఏవైతే లిఖించబడి ఉన్న వాస్తవ అంశాలను తొలగించే ప్రక్రియను, కోవిడ్‌ను సాకుగా చూపించి తొలగించడం దారుణమన్నారు. దీనిని ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్, ప్రజా సంఘాలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. విద్యార్థులు ప్రధానంగా పరిశోధనలు చేసేందుకు, పరిశీలించేందుకు మానవ పరిణామ క్రమంలో అద్భుతమైన ఆవిష్కరణలు చేసేందుకు దారిసిన ప్రశ్న లేకుండా చేసేటటువంటి పాఠ్యాంశాలను మాత్రమే ఉంచడం, ప్రశ్నించేటటువంటి పాఠ్యాంశాలను తొలగించే ప్రయత్నం కేంద్రం చేస్తుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు కీలక భూమికను పోషించిన జాతి పితగా పేరు గావించిన గాంధీ. ఈ పోరాటంలో పాల్గొన్న అనేక మంది మహాత్ముల చరిత్రను, వీరిని హింసించి చంపిన వారి చరిత్రను తొలగించడం సరికాదన్నారు. విద్యార్థి దశ నుంచి ప్రశ్నించే తత్వాన్ని నేర్పించిన భగత్‌సింగ్ జీవిత చరిత్ర, మానవ సమాజ పరిణామంలో ఒక జంతువుకు మరో జంతువుకు మధ్య అంతర సంభందం ఏలా ఉంటుందో తెలియజేసే డార్విన్ పరిణామవాదాన్ని , మూలకాల సిద్ధాంతాన్ని రూపు మాపి అభూత కల్పనలతో ఉన్నటువంటి అశాస్త్రీయ అంశాలను చూపించే ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రాబోవు తరాల వారికి వాస్తవాలు తెలుసుకోవడం కోసం ఖచ్చితంగా ఎన్‌సిఆర్‌టి కృషి చేయాలని ఆమేరకు తొలగించిన పాఠ్యాంశాలను తిరిగి పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని డిమాండ్ చేశారు. యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, మోడల్ స్కూల్ యూనియన్ నాయకులు సుబ్బారావు, జయరాం, ఏఐఎస్ఎఫ్ నాయకులు మస్తాన్, ప్రజా సైన్స్ వేదిక నుంచి ఎన్.నారాయణ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివిశేషులు, చలపతిశర్మ ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు



నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-కదుకూరు

కందుకూరు ఎంపి యూపి స్కూల్లో జి మాధవరావు హెచ్ఎం ఆధ్వర్యంలో అమ్మ వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజర్స్ బి.వి.రమణ , సులోచన దంపతులు విద్యార్థులకు నోట్ బుక్స్ , పలకలు తదితర విద్యా సామగ్రిని అందజేశారు. బివి రమణ మాట్లాడుతూ బాగా చదువుకొని ఉన్న స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులను గౌరవిం చాలని సూచించారు. బివి రమణ సులోచన దంపతులను సన్మానించారు. హెచ్ఎం గారు పాఠశాల సిబ్బంది బి విరమణ దంపతులకు అభినందనలు కతజ్ఞతలు తెలిపారు.

లోకేష్ పిచ్చి కేకలు వేస్తున్నారు...

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

చంద్రబాబుబాబుపై కోపంతోనే నారా లోకేష్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం వైసిపి జిల్లా కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు. తాత ఎన్‌టి రామారావుకు వెన్నుపోటు పొడిచిన వాడు తనకు పొడవడా అని లోకేశ్ భయపడిపోతున్నారన్నారు. తనను వదిలేసి దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌పై ఆశలు పెట్టుకున్నాడనే కోపంతో లోకేష్ ఉన్నారన్నారు. లోకేశ్ తన తండ్రి మీద ఉన్న ఫ్రస్టేషన్ తమ మీద చూపిస్తున్నారన్నారు. మంగళగిరిలో ఏడవలేని వాడు రాష్ట్రమంతా తిరిగి ఏడుస్తారా అని ఎద్దేవా చేశారు. లోకేశ్‌ను తన తండ్రే లైట్‌గా తీసుకున్నారన్నారు. పాదయాత్ర సర్కస్ కంపెనీలా సాగు తుందన్నారు. ఒక ముఖ్యమంత్రి మనవడిని అని చెప్పుకునే అర్హత నీకెక్కడిదన్నారు. లేస్తే మనిషిని కాదంటూ లేస్తే ఏదో చేసేస్తారట అని ప్రశ్నించారు. మిమ్మల్ని ప్రజలు లేవనిస్తే కదా..మీకు అధికారం ఇస్తే కదా..అని అన్నారు. నువ్వు, నీ తండ్రీ కలలు కంటే అధికారంలోకి వస్తారా. అన్నారు. ప్రజలంతా జగన్ పాలనలో సుభిక్షంగా ఉన్నారన్నారు. సర్వేపల్లిలో జరిగిన సభ ఫ్లాప్ అయ్యిందన్నారు. సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి గెలవలేరని సర్వేలు చెప్పాయన్నారు.



మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

'కాకాణి'.. నోరు అదుపులో పెట్టుకో...!

టిడిపి నేత సోమిరెడ్డి ఆగ్రహం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నోరు అదుపులో పెటు ్టకోవాలని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆది వారం కాకుపల్లి లోని యువగళం నుంచి ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వేపల్లిలో జరిగిన బహిరంగ సూపర్ సక్సెస్ అయ్యిందని, దానిని చూసి కాకాణికి నిద్రపట్టడం లేదన్నారు. సర్వేపల్లిలో కాకాణి ఓడిపోతారని పికె టీమ్ సర్వేలో తేలిందన్నారు. ప్రస్తుతం 17 వేల ఓట్ల తేడాతో కాకాణి ఓడిపోతారన్నారు. ఆయన స్థాయి మరిచిపోయి లోకేష్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. తమకు నోరు ఉందని, భాష మాట్లాడడం తెలుసని తెలిపారు. సంస్కారం లేకుండా నీచమై భాష వాడుతున్నారన్నారు. నాలుగేళ్లలో వైసిపి జిల్లా ప్రజలకు ఏం చేసిందో చెప్పాలన్నారు. లోకేష్ పాదయాత్రలో వైసిపి నేతలు చమటలు పడుతున్నా యన్నారు. మరోసారి ఇలాంటి మాటలు మాడితే సరైన రీతిలో బుద్ధిచెబుతామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పక్కన సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



'మానుగుంట' ప్రత్యేక పూజలు

ప్రజాశక్త-కందుకూరు

గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా కోవూరు రోడ్డులోని సాయిబాబా ఆలయంలో వేడుకలు గత ఐదు ఆరు రోజు లుగా కార్యక్రమాలు ఘనంగా జరుగు తున్నా యి. ఆదివారం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎంఎల్‌శ్రీ మహీధర్ రెడ్డి ఆల యానికి చేరుకుని బాబాని దర్శించ ుకున్నారు. గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు .

పాదలకూరు :పట్టణంలోని షిరిడి సాయి మందిరంలో సోమవారం గురుపూర్ణిమ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 5గంటల 15 నిముషాలకు హారతి తో వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు.

హౌస్ సర్జన్ ఆత్మహత్య



హౌస్ సర్జన్ చైతన్య మృతదేహం



చైతన్య (ఫైల్)

ప్రజాశక్తి-నెల్లూరు

నారాయణ మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్‌గా చేస్తున్న చైతన్య (24) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆదివారం తెల్లవారు జామున ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన చైతన్య నారాయణలో హౌస్ సర్జన్ చేస్తోంది. మూడు నెలల కిందటే ఆమెకు వివాహమైంది. చైతన్య మరణానికి వ్యక్తిగత కారణాలు ఏమైనా ఉన్నాయా.. భర్త వేధింపులా.. లేక కళాశాల యాజమాన్యం వేధింపులు ఏమైనా ఉన్నాయా అన్న అంశం పోలీసుల విచారణలో తేలనుంది. నెల్లూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చేస్తున్నారన్నారు.. ఈ సమాచారం రెండు మూడు వారాల కిందట తెలిసింది. ఒక సందర్భంలో చైతన్యను భర్త కొట్టారు. వీటన్నింటిపై తాము చర్యలు తీసుకుం దామనుకుంటున్న ఈ సంఘటన జరిగింది అని కుటుంబ సభ్యులు తెలిపినట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థి సంఘాలు ఆందోళన

నారాయణ మెడికల్ కళాశాలకు చెందిన హౌస్‌సర్జన్ చైతన్య మృతికి సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి.

భర్త వేధింపులే కారణం
- కుటుంబ సభ్యులు

వివాహం చేశాం. గత కొన్ని రోజులుగా చైతన్య భర్త వివాహేతర సంబంధాలు పెట్టుకొని వేధింపులకు గురి చేస్తున్నారన్నారు.. ఈ సమాచారం రెండు మూడు వారాల కిందట తెలిసింది. ఒక సందర్భంలో చైతన్యను భర్త కొట్టారు. వీటన్నింటిపై తాము చర్యలు తీసుకుందా మనుకుంటున్న ఈ సంఘటన జరిగింది అని కుటుంబ సభ్యులు తెలిపినట్లు పోలీసులు తెలిపారు.

కుటుంబ కలహాలు ఉన్నాయి..

శ్రీనివాసులురెడ్డి - నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్

హౌస్‌సర్జన్ ఆత్మహత్యపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులరెడ్డి మీడియాతో మాట్లాడారు. చైతన్య తల్లిదండ్రులు ముందు రోజు ఫోన్ చేయగా కుటుంబానికి సంబంధించిన వాదనలు చోటు చేసుకున్నాయని, మరుసటి రోజు ఫోన్ చేస్తే లిఫ్టు చేయడం లేదని, తమతో మాట్లాడమని చెప్పాలని స్నేహితులకు ఫోన్ చేసి కోరారన్నారు. మృతురాలి స్నేహితులు విధి నిర్వహణలో ఉండటం కారణంగా కేర్ టేకర్ సుమతికి ఫోన్ చేయగా గదికి వెళ్లి చూడగా లాక్ చేసి ఉండటాన్ని గుర్తించిందన్నారు. తలుపు ఎంత సేపు కొట్టినా గది నుంచి ఎటువంటి అలికిడి లేకపోవడంతో వెంటనే సెక్యూరిటీని పిలిచి డోర్‌లాక్ ఓపెన్ చేసే ప్రయత్నం చేశామన్నారు. అప్పటికే చైతన్య తల్లిదండ్రులతో వీడియో కాల్‌లో ఉన్నారని, జరుగుతున్నదంతా వారు చూస్తున్నారన్నారు. ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఉండటాన్ని గుర్తించి వెంటనే కిందకు దించి హుటాహుటిన వైద్యచికిత్సల నిమిత్తం అత్యవసర విభాగానికి తరలించి సిపిఆర్ చికిత్సలు అందజేసినప్పటికీ ప్రయోజనం లేకపోయిందన్నారు.

వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రం యూనిఫాం సివిల్ కోడ్‌ను తీసుకురావడం రాజ్యాంగ వ్యతిరేకమంటూ సిపిఐ, ఎస్‌డిపిఐ ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆదివారం గాంధీబొమ్మ సెంటర్‌లో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, ఎస్ డి పి ఐ జిల్లా అధ్యక్షులు రఫీ, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియా మాట్లాడారు. 2018లో జాతీయ లా కమిషన్ ఉమ్మడి పౌర స్మృతిపై కేంద్రానికి అభ్యంతర నివేదిక అందజేసిందన్నారు. అయినప్పటికీ కేంద్రం యూనిఫాం సివిల్ కోడ్‌న తీసుకొస్తామని చెప్పడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. మన భారత దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్న భిన్నమైందన్నారు. 2014 ఎన్నికల ముందు మన ప్రధాని మోదీ కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకొనేందుకు ఎన్నో వాగ్దానాలు చేశారన్నారు. వాటిల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వ శాఖలన్నీ ప్రయివేటుపరం చేస్తూ ప్రజలు ప్రశ్నించే సమయంలో ఇలా ఏదో ఒక చట్టాన్ని తీసుకొచ్చి ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారన్నారు. ఈ క్రమంలో మత ఘర్షణలను సిపిఐ నాయకులు అజీజ్, మున్నా, అహ్మద్, మధు, లతీఫ్, బాబు, షాకీర్, హాజీఅలీ, బాదుల్లా, ముస్లిం ఫెడరేషన్ నాయకులు మౌలానా అజీజ్, రాహుల్, ఉమర్, హనీఫ్, ఎస్ డి పి ఐ నాయకులు, ఆబిద్, ఖలీల్, రెహమాన్, రఫీ ఉన్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని బోయిల చిరివెళ్ల గ్రామానికి చెందిన ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సాయిప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. బోయిలచిరివెళ్ల గ్రామానికి చెందిన చల్లా సురేష్ సురేఖ దంపతులు వీరికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. బేల్దారి పనులు చేస్తూ జీవనం సాగించే సురేష్ గత మూడు నెలల క్రితం గ్రామం నుంచి ఆత్మకూరు పట్టణంలో అద్దె ఇల్లు తీసుకొని నివసిస్తున్నారు. భార్య సురేఖ టైలరింగ్ పనులు చేస్తూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటుంది. పిల్లలిద్దరినీ ఆత్మకూరులో చదివిస్తున్నారు. సురేష్ మద్యానికి బానిసగా మారాడు. ఈ క్రమంలో శనివారం దంపతుల మధ్య జరిగిన చిన్నపాటి వివాదం చోటుచేసుకుంది. దాంతో సురేష్ స్వగ్రామమైన బోయిలచిరువెళ్లలోని తన పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు మద్యంలో కలుపుకొని తాగాడు. సమాచారం తెలుసుకున్న గ్రామంలోని కుటుంబ సభ్యులు తొలుత ఆత్మకూరులో చికిత్స కోసం చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం నెల్లూరు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్‌షాక్‌తో ఆక్వారైతు మృతి

ప్రజాశక్తి-కావలి : మండలంలోని పెద్దనట్టు గ్రామానికీ చెందిన వాయిళ్ల బుజ్జయ్య (44)శనివారం రాత్రి రొయ్యలగుంతలో మేత వేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం ఉదయం మృతుడి కుమారుడు వాయిళ్ల సోమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కావలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వివరాల మేరకు.. మృతుడు వ్యవసాయం, రొయ్యల గుంతలు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో రొయ్యల మేత వేయడానికి వెళ్లినట్లు, ప్రమాద వశాత్తూగా కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే పడిపోయినట్లు, పక్క పొలం యజమాని వాయిల వెంకట్రావు చూసి మృతుని భార్య పిల్లలకూ ఫోన్ ద్వారా చెప్పినట్లు, వెంటనే కావలిలోని ఆనంద్ ఆసుపత్రికీ తీసుకొని పోయినట్లు తెలిపారు. డాక్టరు చూసి చనిపోయినట్లుగా నిర్ధారించారని రాత్రి పొద్దుపోయినందున బంధువుల సలహా మేరకు ఆదివారం ఉదయం 7 గంటలకి పోలీస్ రిపోర్ట్ ఇచ్చారు. కావలి రూరల్ ఎస్ఐ సుమన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోను ఢీకొన్న కారు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఏర్పేడు జాతీయ రహదారిపై కృష్ణాపురం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎఎస్‌పేట మండలం గుడిపాడుకు చెందిన రసూల్, బీబీజాన్, తమ పిల్లలను జవహర్ నవోదయ విద్యాలయానికి ఆటోలో తీసుకెళ్తుండగా వెనుక నుండి వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రసూల్, బీబీ జాన్‌కు తీవ్ర గాయాలు కాగా నెల్లూరు ఆసుపత్రికి తరలించారు.

పిఎం కిసాన్ ఈ-కెవైసి గడువు పొడగింపు

ప్రజాశక్తి-కొడవలూరు : పిఎం కిసాన్‌కు సంబంధించి ఈ కెవైసి చేయించుకొనేందుకు గడువు పొడగించినట్లు ఎఒసిహెచ్ఎస్ లక్ష్మి ఆదివారం ప్రకటనలో తెలిపారు. మండలంలో 3,600 మంది రైతులు పిఎం కిసాన్‌కు ఈ కెవైసి చేయించుకోవాల్సి ఉండగా ఇంకనూ 400 మంది రైతులు చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈకెవైసి చేసుకొన్న రైతులు మాత్రమే పిఎం కిసాన్ నగదు పొందేందుకు అర్హులవుతారని తెలియజేశారు.

నేడు మోటార్ బైక్ బహిరంగ వేలం

ప్రజాశక్తి-కొడవలూరు : కోవూరు ఎస్ఇబి స్టేషన్‌కు సంబంధించిన టివిఎస్ రైడర్ మోటర్ బైకు సోమవారం ఆ స్టేషన్ ఆవరణంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కోవూరు ఎస్ఇబి సిఐ ఆర్.నరహరిరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. దీని ధరను ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.47 వేలుగా నిర్ణయించినట్లు తెలిపారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు కోవూరు ఎస్ఇబి స్టేషన్‌వద్ద జరిగే వేలంకు హాజరు కావాలని సూచించారు.

పొదుపు సభ్యులు 'లోకోస్'లో నమోదవ్వాలి

ప్రజాశక్తి-కొడవలూరు : ప్రతీ పొదుపు గ్రూపు సభ్యురాలు విధిగా 'లోకోస్' యాప్లో నమోదు కావాలని వైఎస్ఆర్ క్రాంతి పథం ఎపిఎం ఎస్.రుక్మిణి సూచించారు. కొడవలూరులో పొదుపు గ్రూపుల లీడర్లతో ఆదివారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ సభ్యురాలు వారి ఆధార్, బ్యాంక్ ఖాతా, ఫోన్ నంబర్లో లోకోస్ యాప్లోని ఎన్ఆర్ఎల్ఎం (నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్)లో నమోదు కావాలన్నారు. ఇందులో నమోదైన సభ్యులే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రుణాలు పొందేందుకు అర్హులవుతారని తెలిపారు. సిసి కె.ఉదయ్ కుమార్, విఎఒ జి.కవిత, పొదుపు లీడర్లు పాల్గొన్నారు.

అరుణాచలంకు తరలిన భక్తులు

ప్రజాశక్తి-కావలి : గురుపౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరిప్రదక్షిణకు ఆదివారం కావలి ఆర్‌టిసి బస్టాండ్ నుండి రెండు సూపర్ లగ్జరీ బస్సులలో భక్తులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు భక్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి యాత్ర శుభప్రదం కావాలని కోరారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యమ్.రమేష్, బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా గురు పౌర్ణమి ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని శివాలయం ప్రాంగణంలో వెలసి ఉన్న శిరిడి సాయిబాబా ఆలయం, సత్సంగ సెంటర్‌లోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను స్థానికులు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. మండలంలోని మహిమలూరు గ్రామంలో గురుపౌర్ణమి ఏర్పాట్లను ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు. మహిమలూరు సాయిబాబా ఆలయంలో సోమవారం జరిగే గురుపౌర్ణమి ఉత్సవ దాతలు ఎర్రరెడ్డి నాగ మోహన్ రెడ్డి - మహితతో ఉభయకర్తలుగా నిలిచారు. అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలియజేసింది. ఆషాడమాసం గురుపౌర్ణమి కార్యక్రమాలు జరుపుకుంటున్నారు.

ప్రజాశక్తి-సంగం : సాయినగర్‌లో వెలసి ఉన్న సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా సాయి భక్తులు పెన్నా నది వద్దకు చేరుకుని పూజలు నిర్వహించి బిందె నీటితో నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు సాయినామ దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని గాంధీవీధిలో ఉన్న సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు బుచ్చి అమర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, పేదలకు దుస్తులు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాత బిట్రగుంట గ్రామంలో ఉన్న ద్వారకా నగర్ సాయిబాబా మందిరం నందు గురుపౌర్ణమి వేడుకలను ఆలయ వ్యవస్థాపకుడు కట్టు పోలీసు బ్రహ్మానందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నామని, ఎద్దుల బండ లాగు పోటీలను జరుపుతున్నాము. విశ్వనాథరావుపేటలో ఉన్న శిరిడీ సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేట శ్రీధర్, శివ తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలందాలి

ప్రజాశక్తి-నెల్లూరు


మాట్లాడుతున్న డాక్టర్ ఎం వి రమణయ్య

వైద్యులు వైద్యాన్ని సేవగా భావించి పనిచేసినప్పుడే ప్రజలతో మంచి సంబంధాలు ఉంటాయని ప్రజారోగ్య వేదిక మాజీ కార్యదర్శి డాక్టర్ సురేష్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో "వైద్యులు - రోగుల సంబంధాలు - సార్వత్రిక ఆరోగ్య రక్షణ" అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో వైద్య సేవలల్లో డాక్టర్ బి.సి.రాయ్ చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డును ఇచ్చిందన్నారు. అప్పటినుంచి ఆయన జయంతి రోజైన జులై 1న దేశవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. వైద్యరంగం అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటుందన్నారు. వైద్యం ఎంతో అభివృద్ధి చెందుతున్నా అందరికి అందని ద్రాక్షలా మారిందన్నారు. ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమన్నారు. ప్రభుత్వ వైద్య విద్యను ఉచితంగా అందిస్తే వైద్యులు వైద్యాన్ని సేవగా భావించే పరిస్థితి వస్తుందన్నారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వైద్య సీట్లను కొనుగోలు చేసిన తర్వాత వైద్యాన్ని సేవగా చూడటం కష్టమన్నారు. వైద్యాన్ని సేవగా చూడాలంటే ప్రభుత్వం ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా నిస్వార్థ ప్రజాసేవలు అందించిన చెవి, ముక్కు, గొంతు స్పెషలిస్టు రిటైర్డ్ డాక్టర్ బి.తిరుపాలు, దంతవైద్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఏడుకొండలు, నగరంలోని ఎం.సి.ఆర్ మెడికల్ కాలేజీ లోని ఫార్మ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై.లక్ష్మి, పీడియాట్రిక్ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.సి. లక్ష్మి ప్రసన్నలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షులైన డాక్టర్ బి.రామశేఖరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంవి రమణయ్య, శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం కన్వీనర్ నగేష్, ప్రజారోగ్య వేదిక జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ

ముఖాముఖి



ప్రజాశక్తి-నెల్లూరు

సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ఉండాలంటే ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కీటక జనిత వ్యాధుల భారిన పడేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ వ్యాధులకు గురికాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ మాటల్లో ..

ప్రశ్న. సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. జిల్లాలో డెంగీ వ్యాధితో ఎంత మంది చికిత్సలు తీసుకున్నారు. మరణాలు ఏమైనా సంభవించాయా..?


జవాబు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో మలేరియా, డెంగీ వ్యాధులను ఏ విధంగా అరికట్టాలి. ఈ వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు ప్రజలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. ఈ సదస్సులు ప్రధానంగా తీసుకొని నగర, రూరల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తునాం. బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్‌కు చెందిన ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాం. ఆశాలు, ఎఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, సూపరవైజర్ల సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. జనవరి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో డెంగీ కేసులు 68 నమోదు కాగా మలేరియా 6 కేసులు మాత్రమే నమోదయ్యాయి. ఎటువంటి మరణాలు నమోదు కాలేదు.

ప్రశ్న. డెంగీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఎన్ని సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు ఎంతమంది నుంచి రక్తనమూనాలు సేకరించి పరీక్షలు చేశారు. నగరంలో ఏయే ప్రాంతంలో ఈ కేసులు నమోదయ్యాయి..?

జవాబు. డెంగీ కేసుల నిర్ధారణ పరీక్షలు నగరంలోని జిజిహెచ్, కావలి ఏరియా వైద్యశాల కందుకూరు ప్రభుత్వ వైద్యశాల, ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రభుత్వం సెంటర్లను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్లలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతోపాటు వైద్యచికిత్సలు అందజేస్తారు. జిల్లా వ్యాప్తంగా జనవరి నుంచి ఇప్పటి వరకు 4275 మంది నుంచి రక్తనమూనాలు సేకరించి డెంగీ నిర్ధారణ పరీక్షలు చేపట్టాం. వీరిలో కేవలం 68 మందికి మాత్రమే నిర్ధారణ అయింది. వీరికి చికిత్సలు అందజేసి పూర్తి ఆరోగ్యవంతులు గా తీర్చిదిద్దాం. నగర శివారు ప్రాంతాల్లో ఈ డెంగీ కేసులు నమోదు అవుతున్నాయి. ఏయే ప్రాంతాల్లో అయితే ఈ కేసులు నమోదు అవుతున్నాయో ఆయా ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం.

ప్రశ్న. ఈ సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు.. దోమతెరలు ఏయే ప్రాంతాల్లో పంపిణీ చేశారు..?

జవాబు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వారంలో ఒక రోజు తప్పని సరిగా డ్రై డే కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇంటింటి సర్వే నిర్వహించడంతోపాటు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, స్ప్రే కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నాం. గ్రూప్ సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. హై రిస్క్ కలిగిన ప్రాంతాలైన రాపూరు, డక్కిలి దోమల నివారణకు 57900 దోమతెరల పంపిణీ చేశాం. జిల్లాలో ఏయే ప్రాంతాల్లో మురుగు నీరు నిలువ ఉంటుందో వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు దోమ గుడ్లు, ల్వారా లను నాశనం చేసేందుకు మత్స్యశాఖ అధికారుల సహాయంతో గంభూజియా చేపలను వదిలిపెట్టాము.


నూతన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

ఎపిపిటిడి జనరల్ బాడీ సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎపిఎస్ఆర్‌టిసి (ఎపిపిటిడి) ఎంప్లాయిస్ యూనియన్ డిపో జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఇటీవల డిపో ఇతర యూనియన్ల నుండి ఎంప్లాయిస్ యూనియన్‌లో 18 మంది ఉద్యోగులకు యూనియన్ సభ్యత్వంతో స్వాగతించారు. ఇయు రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ జి.నాగేశ్వరరావు, ఎపిజెసి నెల్లూరు కార్యదర్శిగా నియమితులైన ఇయు రీజనల్ కార్యదర్శి ఒ.వి.ప్రసాద్‌కు సన్మానించారు. తదుపరి డిపో ఇయు నూతన కమిటీ ఎన్నుకున్నారు. డిపో కార్యదర్శిగా ఎం.చిన్నారెడ్డి, ప్రెసిడెంట్‌గా కె.విజయ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ ఫకీర్ సా, ట్రెజరర్‌గా ఎస్ఎస్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంప్లాయిస్ యూనియన్‌లో నూతనంగా చేరినవారు ఎ.ప్రతాప్ రెడ్డి, కె.అశోక్, జి.విజయభాస్కర్, కె.జనార్దన్ రెడ్డి, టి.రామ రాజు, షేక్ హసన్ భాషా, సిహెచ్ చంద్ర మోహన్, కె.నరసింహ, కేవిస్ కుమార్, గురుస్వామి మస్తాన య్య, పెంచలయ్య, రాజశేఖర్, ఫర్రూన్, ఎన్వి రమణమ్మ వెంకమ్మ చేరారు. జోనల్ కార్యదర్శి శ్యామల్ బాబు, జోనల్ జాయింట్ సెక్రటరీ ఎన్ వి సుబ్బారావు, రీజనల్ నాయకులు భాస్కర్ రెడ్డి, డిపో నాయకులు తిరుమలరెడ్డి, పికె హుస్సేన్ మాధవ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, వంశీరెడ్డి, సుబ్బారావు, గణేష్, నరసింహారావు తదితరులున్నారు.



రాజగోపాల్‌రెడ్డిని కలిసిన వైసిపి నేతలు

ప్రజాశక్తి-ఉదయగిరి

నియోజవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డిని వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్చి ఎస్దాని, ఉపసర్పంచి ముర్తుజా హుస్సేన్ కలిశారు. ఆదివారం బ్రాహ్మణపల్లిలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఉదయగిరిలోని హైస్కూల్ గ్రౌండ్‌లో 5వ తేదీన జరిగే సమావేశంపై సుదీర్ఘంగా పలు అంశాలపై చర్చించారు. నవరత్నాలు, గడపగడప పర్యటన పలు అంశాలపై సమన్వయకర్త వారిని అడిగి తెలుసుకున్నారు. మొదటగా జరిగే సమావేశానికి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో గాజుల తాహెర్, దాదాభాయ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైద్యులు

మెగా ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

చేజర్ల మండలంలోని మాముడూరు గ్రామంలో ఆదివారం నెల్లూరుకు చెందిన రైట్స్ వసంత చారిటబుల్ ట్రస్ట్ వారు సంయుక్తంగా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పీడియాట్రిక్, గర్భకోశ వ్యాధులు, డెంటిస్ట్, ఆర్థో, తదితర అనేక రకాల వ్యాధులకు ప్రముఖ వైద్యులు చైతన్య, సురేష్, విజయ వేలాంగణి, మల్యాద్రి, ఎన్ సహన, షావాలిస్ డాక్టర్లు వైద్య సేవలందించారు. మాముడూరు, రెడ్డివారికండ్రిక, పెల్లేరు తదితర గ్రామాల నుండి సుమారు 200 మందికిపైగా వైద్య సేవలు పొందారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు, సుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. వైసిపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి శిబిరం ఏర్పాటుకు తన సహకారం అందించారు. సంస్థ సిబ్బంది సురేంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాటంరెడ్డిపై అవాస్తవాలు సరికాదు

ప్రజాశక్తి-అల్లూరు

మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిపై వస్తున్న విష ప్రచారాలను నమ్మొద్దని కేవలం కొందరు స్వార్థపరులు పనిగట్టుకుని లేనిపోనీ ఆరోపణలు చేస్తున్నారంటూ అనంతరాజు బాలకృష్ణంరాజు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రం స్థానిక కాటంరెడ్డి ఇంటి వద్ద పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు 2024 ఎన్నికల్లో తమ నాయకుడు తప్పక పోటీలో ఉంటాడని తెలిపారు. వైసిపి, టిడిపి నేతలు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని ఇది వారికి మంచి పద్ధతి కాదని సున్నితంగా హెచ్చరించారు. కాళ్లకు శస్త్ర చికిత్స నిమిత్తం గత 5 నెలల నుండి హైదరాబాదులో విశ్రాంతి తీసుకుంటున్నారని 15వ తేదీ పైన అల్లూరు వస్తారని తెలియజేశారు. గత ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసి స్వల్ప ఓట్ల మెజారిటీతో ఓడిపోవడం జరిగిందన్నారు. ఒకవైపు జగన్ గాలి మరోవైపు సొంత పార్టీలో నేతల పోటుతో పరాభవం చెందామన్నారు. టిడిపి ఇన్‌ఛార్జిగా ఉన్న తమ నాయకుడు కావలిలో అనేక ధర్నాలు చేపట్టి అధికార పార్టీ నాయకులను ఢీకొన్నట్లు గుర్తు చేశారు. ఇది గ్రహించలేని అధినాయకుడు కొంతమంది చెప్పుడు మాటలు విని ఆయన్ను పక్కన పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రస్తుతం కావలికి నకిలీ ఇన్‌ఛార్జిని పెట్టామని స్వయంగా పార్టీ నేతలే ప్రచారం చేసుకుంటున్నారని వివరించారు. ఆర్థిక పరిస్థితులు బాగా లేవని అపోహలు సృష్టిస్తూ కొంతమంది పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని తమ నేత వద్ద ఆర్థిక పరిస్థితులకి ఎలాంటి డోకా లేదన్నారు. రాబోవు ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా లేక పార్టీ నుండి కచ్చితంగా పోటీ చేసి బ్యాలెట్ పేపర్లో ఉంటామని హామీనిచ్చారు. తమ నాయకుడు విశ్రాంతిలో ఉన్నప్పటికీ నిత్యం ప్రజల బాగోగులు చూస్తూ విద్య, వైద్య పరంగా ఆదుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే విష్ణు శంఖారావం పేరిట అనేక గ్రామాలు తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నామని మళ్లీ తమ నేత ప్రజల వద్దకు వెళ్లి వారికి అండగా నిలబడతాడని హామీనిచ్చారు. కార్యక్రమంలో గోసల గోపాల్‌రెడ్డి, ఎరటపల్లి శేఖర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, గోపికృష్ణ, మురళిరెడ్డి తదితరులున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నేతలు


మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

'యువగళం' జయప్రదానికి సమీక్ష

ప్రజాశక్తి-కావలి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన "యువగళం పాదయాత్ర" కావలి నియోజక వర్గంలోకి 7వ తేదీన ప్రవేశిస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్రలో చేసే కార్యక్రమాల గురించి చర్చించారు. పార్టీ శ్రేణుల సలహాలు, సూచనలు అందుకున్నారు. కావలి రూరల్ మండలం, తుమ్మలపెంట పంచాయతీ, మోర్లవారిపాలెం గ్రామస్తులు, టిడిపి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మోర్ల సురేష్ గౌడ్ ఏర్పాటు చేసిన పొంగళ్ల కార్యక్రమానికి మాలేపాటి సుబ్బానాయుడు హాజరయ్యారు. వీరితోపాటు కావలి పట్టణ, రూరల్ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కావలి నియోజకవర్గంలోకి 7వ తేదీన ప్రవేశిస్తున్న సందర్భంగా ఆదివారం బోగోలు పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు పాదయాత్రలో చేసే కార్యక్రమాల గురించి చర్చించారు. సీనియర్ నాయకులు ఎన్నబత్తిన వెంకటేశ్వర్లు, కాంట్రా రఘురాం నాయుడు, లేళ్లపల్లి సుధీర్ బాబు, లక్కాకుల మాధవరావు, దన్యాసి శ్రీధర్, వెంకటేశ్వర్లు రెడ్డి, రవి, హరిబాబు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్లూరు చెరువులో చేపలు పడితే చర్యలు

ప్రజాశక్తి-అల్లూరు


మాట్లాడుతున్న మత్స్య శాఖ జెడి నాగేశ్వరరావు

అల్లూరు చెరువులో చేపలు పట్టేందుకు ఎవరికీ ఎలాంటి హక్కు లేదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు హెచ్చరించారు. ఆదివారం ఆయన అల్లూరు చెరువు వద్దకు విచ్చేసి అక్రమ చేపల వేటను నిలిపివేశారు. అందులో భాగంగా వలలు, బోట్లు సీజ్ చేసి వాహనంలో నెల్లూరుకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్ఐ ట్యాంక్ ప్రభుత్వ ఆధీనంలో ఉందని పైలెట్ ప్రాజెక్టు కింద ఉన్న ఈ చెరువులో కొందరు అనధికారికంగా చేపలు పట్టుకుంటున్నారని ఇదే సంఘటన మళ్లీ పునరావృతమైతే సీజ్ చేసిన వలలు, బోట్లను నాశనం చేస్తామని తెలియజేశారు. సుమారు 4-5 నెలల నుండి చేపలు పట్టవద్దని చెబుతున్నా కొందరు అధికారుల మాటలు లెక్కచేయకుండా నిత్యం చేపలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతటి వారైనా నిబంధనలను ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోబోమని తెలిపారు. ఇదిలా ఉండగా అధికార పార్టీకి చెందిన కొంతమంది బడా నేతలు చెరువులో ఉన్న కోట్ల రూపాయల మత్స్య సంపదను కొల్లగొడుతూ అందిన కాడికి దోచుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ దోపిడీపై గిరిజనులు అలాగే కొన్ని వర్గాల నేతలు కొద్ది నెలల నుండి అలుపెరగని పోరాటం సాగిస్తున్నారని సంబంధిత విషయాన్ని స్వయంగా కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి తెలిపారన్నారు. స్పందన జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు పూర్తి సమాచారం అని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పి, మత్స్య శాఖ జెడి, కావలి ఆర్‌డిఓ పలు శాఖల అధికారులను కలసి మత్స్య సంపద దోపిడీని అరికట్టాలని వారి గోడు వెళ్లబోసుకున్నారు. కాగా దోపిడీకి అలవాటు పడ్డ అధికార పార్టీ నేతలు నిత్యం చేపల వేట కొనసాగిస్తున్నారని తెలుపుతున్నారు. ఇకనైనా అధికారులు దోపిడీదారులపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఎఫ్‌డిఓ శ్రీనివాసులు, విఎఫ్ఎలు శ్రీకాంత్, సమీర్ సాగర్ మిత్ర అఫ్సర్ భాషా తదితరులు ఉన్నారు.

ఉద్యోగ అవకాశాన్ని కల్పించండి సారూ..

- వికలాంగుడి ఆవేదన

ప్రజాశక్తి-అల్లూరు


బాధితుడు మేకల సూరిబాబు

అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని వికలాంగుడు మేకల సూరిబాబు ఆవేదన వ్యక్తపరిచారు. తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని గతంలో జాయింట్ కలెక్టర్ వినోద్ కుమార్‌కి తన గోడు విన్నవించగా వలంటీరుగా నియమించారని తెలియజేశారు. తనను అనివార్య కారణాల వల్ల తొలగించినట్లు, జీవనోపాధి నిమిత్తం చిన్న ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు. తల్లిదండ్రులు పని చేయలేరని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సామాజిక పింఛన్ ద్వారా ఇంటి అద్దె చెల్లించుకుంటూ జీవనం సాగిస్తున్నానని పేర్కొన్నారు. కుటుంబ స్థితిగతులు చాలా అధ్వానంగా ఉన్నాయని ఉన్నతాధికారులు జీవనోపాధి కల్పించాలని విన్నవించారు.



గ్యాస్ స్టవ్ వితరణ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ 16వ వార్డు పరిధిలోని బాలకృష్ణారెడ్డి నగర్‌లోని బిట్-2 అంగన్‌వాడీ పాఠశాలకు హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం గ్యాస్ స్టవ్‌ను వితరణంగా అందించారు. రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద.మస్తాన్ రావు యాదవ్, నేడు పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్.ఘనీబాషా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మెన్ నగళ్ల.శ్రీనివాస్ కిరణ్ విచ్చేసి మాట్లాడుతూ పెద్దాయన మంచికి మారుపేరు అని ఆయన పుట్టిన రోజు సందర్భంగా హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా సంస్థ ద్వారా చేస్తున్న సేవలు అమోఘమని తాను కోరితే ఎవరైనా అనాధ పిల్లలకు గానీ, నిరుపేద పిల్లలకు ముగ్గురికి తాను ఉచితంగా విద్యను అందిస్తానన్నారు. కార్యక్రమంలో 1వ పట్టణ ఎస్ఐ షేక్.జమాల్ వలీ, హ్యాపీ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా, దాత కృష్ణపట్నం పోర్ట్‌లో చిరు ఉద్యోగి శివకుమార్, హ్యాపీ సేవాసంస్థ సభ్యులు చేవూరు. ప్రభయ్య, దేవరకొండ.విజయ్, మారుబోయిన. నాగరాజు, షేక్. చాన్‌బాషా(ఫ్లవర్ మార్కెట్) సామజిక కార్యకర్త ముదిగొండ.మాలకొండారెడ్డి, అంగన్‌వాడీ టీచర్ కామేశ్వరమ్మ, అంగన్‌వాడీ ఆయా, పడకండ్ల.నాగమణి పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలోని అటవీ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ గంగా కాటంరాజు దేవస్థానానికి గ్రామంలోని యాదవులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పొంగళ్లు పొంగించి ఘనంగా జరుపుకున్నారు.

బిఎంఆర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో ఆదివారం రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్ 66వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి దర్శిగుంట శశిరేఖ మాట్లాడుతూ ఆయన ప్రజలకు ఎనలేని సేవలు చేశారని పేర్కొన్నారు. బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య సేవలు అలాగే ఎంతోమందికి ఉపాధి కల్పించి ఆదుకున్నారని గుర్తు చేశారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధి కోసం ఎంతో శ్రమించి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారని తెలిపారు. నిత్యం పేద ప్రజల కోసం పరితపించపోతూ మనసున్న మారాజుగా పేరు పొందారని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బీద రమేష్ యాదవ్, దళవాయి మునిరాజా, దర్శిగుంట వెంకయ్య, వాసు, సురేష్, కొల్లుశీనయ్య దాసరి శ్రీహరి తదితరులున్నారు.



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం తుఫాన్ నగర్లో ఉన్న సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో "సంయుక్త నృత్య కళా నిలయం" నృత్య శిక్షణా కళాకారిణి గంగపట్నం లిఖిత ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీదా మస్తాన్ రావుపుట్టిన రోజు సందర్భంగా సంయుక్త సంరక్షణలో ఉన్న పిల్లల మధ్య ఘనంగా కేక్ కటింగ్ చేసి పిల్లలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు, సంయుక్త సేవాసంస్థ ఉపాధ్యక్షుడు గంధం ప్రసన్నాంజనేయులు, విశ్రాంత లెక్చరర్ సంస్థ గౌరవ సభ్యులైన ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, సంయుక్త నృత్య కళా నిలయం నాట్యాచార్యుని గంగపట్నం లిఖిత, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంయుక్త నృత్య కళా నిలయం ద్వారా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు పాల్గొని సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గంధం ప్రసన్నాంజ నేయులు, ఎమ్‌విఎన్ ప్రసాద్‌రావులు మాట్లాడుతూ సంయుక్త నృత్య కళా నిలయం ద్వారా వచ్చే ఫీజులలో కొంత భాగాన్ని ప్రతినెలా ఏదో ఒక రూపంలో సేవా కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశ్యంతో సంయుక్త సేవాసంస్థ నృత్య కళానిలయం ప్రారంభించి, నెల పూర్తయిన సందర్భంగా నేడు మొదటిసేవా కార్యక్రమంగా మొదటి నెలలో వచ్చిన ఫీజు మొత్తాన్ని కేటాయించి బిఎంఆర్ పుట్టిన రోజును సంయుక్త సంరక్షణలో ఉన్న పిల్లల మధ్య ఘనంగా నిర్వహించి పిల్లలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. సంయుక్త నృత్య కళా నిలయం ద్వారా వచ్చే ఫీజులలో కొంత భాగాన్ని కేటాయించి సామాజిక సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. సంయుక్త సేవా సంస్థ అధ్యక్షుడు సురేంద్ర బాటలో తన కుమార్తె లిఖిత కూడా సేవలు కొనసాగించేందుకు ముందుకు రావడం గొప్ప విషయం అని తెలిపారు.



ప్రజాశక్తి-కావలి : బిఎంఆర్ గ్రూప్ అఫ్ ఇండస్ట్రీస్ అధినేత బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాజ్యసభసభ్యులు, డాక్టర్ బీద మస్తాన్ రావు జన్మదిన సంధర్భముగాఆదివారంకావలి 36వ వార్డ్ చెరువు కట్ట గిరిజన సంఘంలో బి.ఎం.ఆర్. ప్రేమాభిమాని గోళ్ల మురళి ఆధ్వర్యంలో అభిమానులు, శ్రేయోభిలాషుల మధ్య బీద మస్తాన్ రావు బావ దేవరాల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఘనంగా భారీ కేక్ కట్ చేసి హర్షధ్వనుల మధ్య సంబరాలు చేసుకున్నారు. అనంతరం పేద గిరిజనులకు, చీరలు, పంపిణీ చేసి, అందరికీ భోజనం ఏర్పాటు చేశారు. మాజీ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, దేవరాల సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ కిరణ్, మాట్లాడుతూ బిఎంఆర్ సేవా కార్యక్రమాలలో ముందుంటారని, ఎన్నో ఉచిత మెగా మెడికల్, కంటివైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు, కంటి అద్దాలు అవసరమైన వారికి ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, కావలి ఎ.ఎం.సి. మాజీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, డిఎస్‌పి వెంకటరమణ, కావలి మున్సిపల్ మాజీ చైర్మన్ నగళ్ల శ్రీనివాస్ కిరణ్, అయ్యప్ప రాజు, గోళ్ల మురళి, ఖాదర్ బాషా, సుధాకర్, బాలకృష్ణ, నువ్విశెట్టి జనేష్, గాదంశెట్టి వేణుగోపాల్, పాదర్తి నాగరాజు, సువర్ణ శ్రీను జానీ, బిఎంఆర్ అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు పుట్టినరోజు సందర్భంగా జెవిఎస్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మద్దిబోయిన శేషాద్రి యాదవ్ బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఆదివారం కేకును కట్ చేసి అల్పాహార విందును ఏర్పాటు చేసి ఘనంగా వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విశ్వనాథరావుపేట, ఇబ్రహీంపేట, బోగోల్ బజార్, భవాని ఎడ్యుకేషన్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని అనాధలకు అల్పాహార విందును అందజేశారు. శేషాద్రి యాదవ్ మాట్లాడుతూ బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో అనాథలకు, యువతకు సేవా కార్యక్రమాలు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, రాజ్యసభలు బీద మస్తాన్ రావను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శశి కుమార్ మాట్లాడుతూ బిఎంఆర్ పుట్టినరోజు వేడుకలను వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో జరుపుకోవాలని ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఏకే సుందర్ రాజ్, కుందుర్తి శ్రీనివాసులు, సత్యనారాయణ, శ్రీనివాసులు, ప్రభాకర్, రవి, రమణరెడ్డి, రవిచంద్ర, జగన్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

